


ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -123 గురువారం 24 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

### ట్రంప్ వ్యాఖ్యల పై వివరణ ఇవ్వడంలో

## ప్రధాని మోడీ విఫలం

**భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం**

**మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ, జులై23(జర్నలిస్ట్ వార్త):** భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ మిగతా2లో...

### పార్లమెంట్‌లో ఆగని

## విపక్షాల రగడ

**- మూడోరోజూ ఉభయసభలు వాయిదా**



**న్యూఢిల్లీ, జులై23(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ మిగతా2లో...

### బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా

# తాత్సారం

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు**

**వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు**

**పార్లమెంటులో ఒత్తిడి**

**తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా..**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**





**న్యూఢిల్లీ, జులై23(జర్నలిస్ట్ వార్త)::** తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ మిగతా2లో...



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**- పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ, జులై23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి మిగతా2లో...

### మహాలక్ష్మితో ఆర్టీసికి

## లాభాల పంట

**- ఉచిత ప్రయాణంతో**

**ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం - 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి**

**- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి**




### పార్టీ అన్నాక విభేదాలు

## సర్వసాధారణం

**- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**




## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు**

**కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి**

**బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు**

**కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,జులై23(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. మిగతా2లో...



## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

**ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన**

**ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం**

**200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం**

**హైదరాబాద్,జులై23(జర్నలిస్ట్ వార్త):** గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మిగతా2లో...

### హైదరాబాద్‌లో

## భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి**



**హైదరాబాద్,జులై23(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ మిగతా2లో...

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

## పంది పంపుల వాగు ఉధృతితో రెండు గ్రామాల మధ్య రాక పోకలకు అంతరాయం .

### ముందస్తు జాగ్రత్తలతో అధికారులు



**బయ్యారం/జులై23,(జర్నలిస్ట్ వార్త)** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కోయగూడెం, సుద్దరేవు నుండి కంబాల పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పంది పంపుల వాగు మసివాగు రెండు పోటెత్తడంతో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామల మద్యన రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారి తహశీల్దార్ నాగరాజు ,సిఐ రవి కుమార్ , ఎస్ ఐ తిరుపతి బుధవారం వాగు,ఉధృతిని,పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాగు ఉధృతి తగ్గిన తరువాత రాక పోకలు సాగించాలని,రైతులు తమ పొలం పనులకు వెళ్లేందుకు వాగు దాటే ప్రయత్నం చేయరాదని,చేపల వేటకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామస్తులకు సూచించారు.రహదారికి అడ్డుగా ట్రాక్టర్ నిలిపి రాక పోకలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సందీప్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి




**హైదరాబాద్,జులై23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచు కుంటూ పోతున్నారు. మహా లక్ష్మి పథకం విరివిగా ఉప యోగించి 200 కోట్ల ప్రయా ణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి పేజీ తరువాయి)

పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు- రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు



**యాదగిరిగుట్ట,,జులై23(జర్నలిస్ట్ వార్త)::** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా సమకూరుతోంది. ఇటీవల భారీగా వస్తున్న భక్తులతో హుండీ ఆదయం పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. దీంతో పాటు- బంగారం 38 గ్రాములు, వెండి 2,800 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు. వీటిని ఎప్పికప్పుడు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు.

# వాటర్ ప్లాంట్ చెడిపోవడంతో ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు.



**చెన్నారావుపేట/జులై23(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలంలోని కొసవాడలో గ్రామ పంచాయితీ ధ్వారా ప్రజలకు మంచినీరు అందించే మినరల్ వాటర్ ప్లాంట్ ప్రస్తుతం పనిచేయండం లేదు. దీంతో ప్రజలు గత సంవత్సర కాలంగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్లాంట్‌ను పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్లాంట్‌లోని కొన్ని యంత్ర పరికరాలు చెడిపోవడం, విద్యుత బిల్లు అధి కంగా వస్తుండడం మినరల్ వాటర్ ప్లాంటును నిలిపివేసినట్లు తెలుస్తోం ది. దీంతో పంచాయతీ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న జనాభా 3,000 పైన కానీ ఇక్కడ ప్రైవేట్ వాటర్ ప్లాంట్లే తప్ప గ్రామపంచాయతి ద్వారా నిర్వహించే వాటర్ ప్లాంట్ ఒక్కటే ఉంది. అది కూడా ఐదు రూపాయలతో నడిపేవారు గత ఆరు నెలలుగా చెడిపోయి ఉండడంతో గ్రామంలోని ప్రజలు ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల ద్వారా ఒక 20 లీటర్స్ డబ్బాకి 15 రూపాయల చొప్పున చెల్లించి కొనుక్కొని నష్టపోవడం జరుగుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే చెడిపోయిన వాటర్ ప్లాంటు కు మరమ్మతులు చేసి మినరల్ వాటర్‌ను అందించాని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సురేష్ ని ఫోన్లో సంప్రదించగా పంచాయతీలో నిధుల కోరత కారణంగా చెడిపోయిన మినరల్ ప్లాంటుకు మరమ్మతులు చేయించలేక పోతున్నట్లు తెలిపారు. చెడిపోయిన వాటర్ మిషన్ బాగు చేయించే బదులు ఆ ఖర్చుతో కొత్తదే వస్తుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో మెయింటెనెన్స్ చార్జీలే లేవని అన్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీ ద్వారా కొత్త వాటర్ ప్లాంట్ నెలకొల్పి చెన్నారావుపేట ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుకుంటున్నారు.

## రైతులు ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి.

**హనుమకొండ డివిజన్ ఉద్యావనశాఖ అధికారి బి సుష్మిత.**



**వేలేరు/జులై23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉద్యావనశాఖ ద్వారా రైతులకు వివిధ రకాల పంటలకు రాయితీలను కల్పిస్తోందని ఈరాయితీలను రైతులు నకాలంలో సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి బి సుష్మిత అన్నారు అందులో 1, కూరగాయల నారు (టమాట, వంగ, వచ్చిమిరవ)క 100/రాయితీ,పరిమతి 5 ఎకరాలు పైన సూచించినటువంటి పంటల నారు ఉద్యానవనశాఖ ద్వారా సిద్ధిపేట, ములుగు, సెంటర్లలో చట్టాదారు పాను బుక్కు ఆధార్కార్డు, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ పత్రాలతో 30 రోజుల ముందు సంబందిత ఉద్యావన శాఖ అధికారులను సంప్రదించాలి. 2, శాశ్వత పందిళ్లు : బీర, కాకర మొదలైన తీగజాతి కూరగాయల సాగుకు 50/శాతం రాయితీ,50,000/ రూపాయలు ఒక్క యూనిట్, (1/2) ఎకరం, పరిమితి 2.1/2ఎకరాలు 3, కూరగాయల సాగులో కలువు సమస్యను అధిగమించడానికి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి రాయితీ 8000, రూపాయలు, 5ఎకరాల వరకు 4, ట్రెల్లిసింగ్(ఊతం) విధానంలో టమాట,ఇతర పంటల సాగుకు రాయితీ సదుపాయం కల్పించబడినది రాయితీ రూ. 10,000 ఒకఎకరం చలిమితి మాత్రమే 5, బిందు సేద్యం ద్వారా ఇతరులకు రాయితీ 80 / శాతం బి సి లకు 90/ శాతం ఎస్ సీ ఎస్టీలకు 100/శాతం, తుంపర్ల సేద్యం అన్ని కేటగిలీ లవారికి 75 / శాతం రాయితీ, ఆసక్తి గల రైతులు ఈ క్రింది ఫోన్ నెంబరు 8977714068 మసంప్రదించండి.

## మండల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- భారీ వర్షాల కారణంగా కన్నాయిగూడెం పోలీస్ ప్రత్యేక బృందాల ఏర్పాటు,**

**- కన్నాయిగూడెం, ఎస్సై వెంకటేష్**



**కన్నాయిగూడెం/జులై23(జర్నలిస్ట్ వార్త):** మండల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కన్నాయిగూడెం, ఎస్సై వెంకటేష్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కన్నాయిగూడెం పోలీస్ ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో మన ప్రాంతానికి విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున అవసరముంటే మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలును మరియు ఐరన్ తీగలు పొరపాటున ముట్టుకోవద్దు తీవ్ర వర్షాలు కారణంగా ఎవరు అయినా పాత ఇంట్లో నివసిస్తుంటే ఈ వర్షానికి తడిసి కూలెందుకు అవకాశం ఉన్నందున అట్టి ఇళ్లను ఖాళీ చేయగలరు తీవ్రమైన వర్షం వలన వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అట్టి ప్రాంతాల్ని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకి వచ్చి ఉండాలని అనవసరంగా వాగులుని దాటవద్దు ఎక్కడైనా రోడ్ల మీదకి నాళాలు పొంగి ప్రవహిస్తుంటే దాని పైనుండి ఎవరు దాటవద్దు అలాగే అలా ప్రవహిస్తున్న నాళాల గురించి, అత్యవసరం ఐతే కన్నాయిగూడెం పోలీస్ వారి ప్రత్యేక బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంటారు కావున కన్నాయిగూడెం పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నెంబర్లు కన్నాయిగూడెం ఎస్ఐ, 8712670089, కన్నాయిగూడెం పోలీస్ స్టేషను నంబర్, 8712670139, లకు సమాచారం ఇవ్వాలని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప దేవాలయానికి దాతల వితరణ..

**108 పత్రాల వెండి నాగవల్లి,లాకర్ బహుకరణ**









**హుజురాబాద్/జూలై23(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ పట్టణంలోని నవగ్రహ, సంతోషిమాత సహిత, పంచముఖ ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి దేవాలయానికి ఆలయ చైర్మన్ కొత్త అశోక్ రెడ్డి కూతురు మరియు అల్లుడు కోమళ్ల రాధిక – విజేందర్ రెడ్డి దంపతులు దేవాలయంలో గల పంచముఖ ఆంజనేయస్వామికి ఇష్టమైన 108 పత్రాల వెండి నాగవల్లి సమర్పించారు. అలాగే అయ్యప్ప స్వామి దేవాలయానికి లాకర్ (బీరువా) బహుకరించారు. వారికి వారి కుటుంబానికి ఆ ఆంజనేయస్వామి, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మరియు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ నిర్వహకులు మనస్ఫూర్తిగా దీవించారు.

## భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దు,**

**కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు,**



**కన్నాయిగూడెం/జులై23(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన రానున్న మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున కన్నాయిగూడెం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు సూచించారు, గోదావరి నది, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్ల పైకి నీరు చేరే అవకాశం ఉన్నందున, కావున కాళీ నడక మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఉదృతంగా ప్రవహించే ప్రదేశాల్లోకి వెళ్లి ప్రమాదనికి గురి కావద్దని సూచించారు, ముఖ్యంగా చేపల వేటకు వెళ్లే జాలార్లు, పశువులు కాయడానికి రైతులు వాగులు వంకల, పరిసర ప్రాంతాలకు వెళ్ళకూడదు సాధ్యమైనంత వరకు అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రావద్దు, అలాగే మండల ప్రభుత్వ అధికారులు నిత్యం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ప్రజలకు కావలసిన సదుపాయాలు చేయాలనీ కోరారు.

## మాజీ జడ్పిటిసి చాడ సరిత మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు.

**మాజీమంత్రి టి హరీష్ రావు.**





**వేలేరు/జులై23(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండల మాజీజడ్పిటిసి చాడ సరిత మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీమంత్రి టి హరీష్ రావు అన్నారు, బుధవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో మాజీజడ్పిటిసి చాడ దశదిన కర్మ సంధర్భంగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా హరీష్ రావు మాట్లాడారు సరిత ఆనతి కాలంలోనే జడ్పిటిసిగా గెలుపొంది వేలేరు ప్రజల మన్ననలు పొందడమేకాకుండా ఆమె మండల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయడమే కాకుండా ఎంఎల్ఎ పల్ల రాజేశ్వర్రెడ్డి సహకారంతో మండలంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు, డబుల్ నిర్మాణం చేపట్టడమేకాకుండా వ్యవసాయానికి సాగునీరు అందించడం కోసం దేవాదుల పైపులైన్ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరు అందించే విషయంలో ముఖ్యభూమిక పోషించిందని కొనియాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పోయాక కొంతమంది పార్టీని వదిలి వెళ్లేక్రమంలో పార్టీతోనే ఉంటానని తనకార్యకర్తలకు అండగా ఉండేదని అన్నారు. ఆమె మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపి కుటుంబసభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలుపుతూ వారికుటుంబ సభ్యులకు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీమంత్రి సత్యవతి రాథోడ్, హుజురాబాద్ ఎంఎల్ ఎ పాడి కౌశిక్ రెడ్డి, మాజీఎంఎల్ ఎలు దా,టి రాజయ్య, వినయ భాస్కర్, చల్ల ధర్మారెడ్డి, శంకర్ నాయక్, మాజీజడ్పి చైర్మన్ డా. సుధీర్ కుమార్, గుంరెడ్డి రాజేశ్వర్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాకేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు లో ఎక్కువ స్థానాలు బీజేపీ కైవసం చేయాలి -నంబూరి




**సత్తుపల్లి/జూలై23(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలు లో ఎక్కువ స్థానాలు బీజేపీ కైవసం చేయాలని నంబూరి అన్నారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో సత్తుపల్లి రూరల్ అధ్యక్షులు శాలి శివ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నంబూరి మాట్లాడుతూత్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలో ఉన్న 20 జెడ్పిటిసి 288 ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ కసరత్తు ప్రారంభించిందని బలమైన అభ్యర్థులను అన్ని స్థానాలలో నిలిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికలలోనే కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో లోపాయికార ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తే మీ మండలాలలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను మీ వారికి కేటాయిస్తామని చీకటి ఒప్పందం కుదుర్చుకొని గెలుపును కొనుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఇంటికి మోడీ సంక్షేమ పథకాలు చేరాయని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రులు కూడా మోడీ సంక్షేమ పథకాలు అనుభవిస్తున్నారని ప్రతి పల్లెలో సిసి రోడ్లు వీధి దీపాలు మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ రైతు వేదికలు స్మశాన వాటికలు ఆయుష్మాన్ భారత్ ముద్ర లోన్స్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేద వారికి చేరాయని ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీ నుంచి చాలామంది బిజెపిలో చేరి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయటానికి రాష్ట్ర పార్టీని సంప్రదిస్తున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శులు సుదర్శన్ మిశ్రా,నాయుడు రాఘవరావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ , మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు సుభని, సీనియర్ నాయకులు రామారావు, పాలకొల్లు శ్రీను,వసంతరావు, సత్యనారాయణ రెడ్డి,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సభ్యత్వ నమోదు లో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి

**డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య...**



**చెన్నారావుపేట/జూలై23(జర్నలిస్ట్ వార్త):** డిటిఎఫ్ సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య కోరారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో డిటిఎఫ్ సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో డిటిఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న డిటిఎఫ్ లో ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్. ఉమాశంకర్, జిల్లా కౌన్సిలర్లు యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్**

**లోతట్టు ప్రాంతాలను, నది వరదను చూడడానికి వెళ్లకూడదు**

**అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు**

**అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712658129 నంబర్ ను సంప్రదించండి**



**భూపాలపల్లి/జూలై23(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మరో 3 రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, చెరువులు, కుంటలను గోదావరి, ప్రాణహిత నదులను చూడడానికి వెళ్లకూడదని, వెళితే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 58129 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావం ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు కింది సూచనలు పాటించాలని ఎస్పీ కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లావాదన్నారు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లావాదన్నారు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండవద్దన్నారు. ఈ సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ తెలిపారు

# ములుగు జిల్లాలో భారీ వర్షాలు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఐపిఎస్,



**ములుగు/జులై23(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో,గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిబుధవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు, ఈ సందర్భంగా వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలు సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, కాల్, 100 ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,

# మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ఒక వరం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/జూలై23(జర్నలిస్ట్ వార్త):** మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ఒక వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం సాయంత్రం భూపాలపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మీ పథకం సంబురాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సులల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోదైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి డిపోలోనే 1,44,72,000 మంది



మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఆర్టీసీకి మహాలక్ష్మీ ఆదాయం రూ.73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ ససోతోపేతమైన చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత ప ప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీ ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం భూపాలపల్లి నుండి దూదేకులపల్లి గ్రామానికి వయా కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం మీదుగా బస్సు సర్వీసును ఆర్టీసీ డీఎంతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్సులో బాంబులగడ్డ వరకు ఆర్టీసీ డీఎం ఇందూ, జిల్లా ఆర్టీఐ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఆరంభించిన మొదలుకాని వైద్య సేవలు.

**మాకు హాస్టల్ వసతి, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం లేదు మెడికల్ కాలేజ్**

**అపరిశుభ్రంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి.**

**సి.టీ స్కానింగ్, ఏం ఆర్ ఐ స్కానింగ్ సేవలు అందుబాటులోకి తేవాలి.**

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**

**భూపాలపల్లి/జులై23(జర్నలిస్ట్ వార్త):** ఆయుష్ ఆరంభించిన ఎంతవరకు వైద్య సేవలు మొదలుకాలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ఆయుష్ ఆసుపత్రి, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు , మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో భూపాలపల్లికీ మెడికల్ కాలేజీ మంజూరు చేయించి, తరగతులను కూడా ప్రాంభించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే 3వ



అకాడమీక్ ఇయర్ క్లాస్ లు కూడా జరుగుతున్నాయన్నారు.ఇక్కడ ప్రధానంగా అన్ని డిపార్ట్మెంట్ల ప్రొఫెసర్ల కొరత ఉందని తెలిపారు.

తక్షణమే ప్రభుత్వం ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లను, నాన్ టీచింగ్ సిబ్బంది ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు తన ద్రుష్టి కీ తీసుకొచ్చిన ప్రధానాంశాలు ఒక్కటి హాస్టల్ వసతి, రవాణా వసతి (బస్సు) కావాలని కోరారు తక్షణమే ఏసీ బస్సులను కొనుగోలు చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అదే విధంగా త్వరతగతిన హాస్టల్ బిల్డింగ్ మరియు మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అందుకు కావాలంటే జిల్లా ఏం ఎఫ్ టీ డి నిధులు ఉపయోగించాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు.

అనంతరం ఆయుష్ హాస్పిటల్ సందర్శించి చేసి ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఆయుష్ ఆసుపత్రి ప్రారంభించి నెలలు గడుస్తున్నా నేటికి వైద్య సేవలు అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరం అని ఏద్దేవా చేశారు.ఏదీ ఏమైనా వెంటనే ఆయుష్ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని అందుకు కావలిసిన టెక్నీకల్, నాన్ టెక్నికల్ సిబ్బంది మరియు పరికరాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగింది.ఇక్కడ ప్రధానముగా హాస్పిటల్ నీట్ నెస్ లేదు, మొత్తం నీళ్ల చెత్తతో హాస్పిటల్ లోపల, ఆవరణలో అపరిశుభ్రంగా ఉంది. పేషెంట్లకి టైం ప్రకారం,మెనూ ప్రకారం భోజనం ఇవ్వడం లేదని మా దృష్టికి పేషంట్స్ తీసుకువచ్చారు.ఇక్కడ చిన్న పిల్లల వార్డులో వెంటిలేటర్ మరియు సి.టీ స్కానింగ్,ఏం ఆర్ ఐ స్కానింగ్ లను జిల్లా డి ఏం ఎఫ్ టీ మంజూరు చేసి వైద్య సేవలను మరింత మేరుగుపరచాలని వైద్య ఆరోగ్యం శాఖ మంత్రి గని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఇక్కడ శానిటేషన్ కాంట్రాక్టర్ సిబంది పై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట భూపాలపల్లి పట్టణ, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లవాగు, జలగలంచ వాగుల వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

## - ములుగు మరియు మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీ లకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం

## : గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేయాలి,

**ఏటూరునాగారం/జులై23(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా లోని పసర, తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ, గుండ్ల వాగు వరుద ఉధృతిని బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు



ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలని ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందిని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే ఈ నెంబర్ కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు, రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదే విధంగా గ్రామాలలో శిథిలవ్యవస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

## - రేగొండ పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్



**రేగొండ/జూలై23(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు.

**ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా ఈరోజు రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉన్న



మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## -నూతన జూనియర్ కళాశాల కన్నాయిగూడెం మండల కేంద్రంలో మంజూరు చేయాలి,

## -ఎస్ఎఫ్ఐ కన్నాయిగూడెం మండల నాయకులు కావిరి బైరేష్,

**కన్నాయిగూడెం/జులై23(జర్నలిస్ట్ వార్త):** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మండల వ్యాప్తంగా విద్యాసంస్థలు సంపూర్ణంగా బందు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ కన్నాయిగూడెం మండల నాయకులు కావిరి బైరేష్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్ల రూపాయలు దాకా రాక పేద మధ్యతరగతి విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు, దాంతోపాటు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల లేక నిరు పేద మధ్యతరగతి విద్యార్థులు పట్టణాలలోకి వెళ్లి చదువుకోవాలంటే చదువులు మార్గ మధ్యలో ఆగిపోతున్నాయని మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేయాలన్నారు, దాంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు, పాఠశాల సమయాలలో బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు, పాఠశాలలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు యూనిఫాం తరగతి గదిలో ఫ్యాను బాత్రూంలో సమస్యలు పరిష్కరించాలన్నారు, పెండింగ్లో ఉన్న ఆశ్రమ పాఠశాల విడుదల చేయాలని బుధవారం కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా బంధు ప్రకటించడం జరిగిందన్నారు, తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామనితెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, వంశీ తదితరులు పాల్గొన్నారు,

# విద్య సంస్థల బంద్ ను విజయవంతం.

## -వామపక్ష విద్యార్థి సంఘాలు

**నర్సంపేట/జులై23(జర్నలిస్ట్ వార్త):** స్థానిక నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని 23 న తలపెట్టిన విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి విజయవంతం చెయ్యాలని వామపక్ష విద్యార్థి సంఘాలు తెలిపారు. బుధవారం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్. నరేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది.కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా



నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాలక పవన్ వరుణ్, బానోత్ స్టాలిన్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి ప్రవలిక కళ్యాణి శ్వేత రజిని నాగేంద్ర,గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో మహాలక్ష్మి సంబరాలు

**నర్సంపేట/జూలై23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో 200కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680కోట్ల ప్రయాణ చార్జీలను ఆధాచేసుకున్న సందర్భంగా మహాలక్ష్మి సంబరాలుబుధవారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ ఆర్ డి ఓ పి. ఉమారాణి పాల్గొని బెస్ట్ ఉమెన్ ప్యాసెంజర్ లు గౌతమి, స్వప్న, స్రవంతి లాను శాలువతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అనంతరం మహాలక్ష్మి ఫ్రీ ట్రావెల్, మహిళా సాధికారత అనే అంశం మీద వ్యాసరచన రాసిన విజేతలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు హెప్సిబా, రియాజ్ సుల్తానా, గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినులు స్నితిక, నంధిత లను బహుమతులు అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట డిపో ఉద్యోగుల సహకారంతో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం విజయవంతగా నడుస్తుందని మహిళా ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్. తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి మెప్ప ఎడిఎంసి. వహీదా డిపిఎంలు అనిల్ శంకర్ డి ఆర్ డి ఏ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రేవతి మరియు అన్ని మండలాల మహిళ పొదుపు సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై23(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూపొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు.వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు.పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగుపాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు.

**పిడుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు.పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టిముడుచుకుని కూర్చోవాలన్నారు.మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు.ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు , నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## చెరువులకు నాటిన జాలీలను వెంటనే తొలగించాలి

### - నీటి పారుదల శాఖ ఏఈ బాలదాసు

**రాయపర్తి/జులై23(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముదిరాజులు చెరువులలో ఖానీలకు ఏర్పాటు చేసిన జాలీలు వెంటనే తొలగించాలని నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బాలదాసు కోరారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు,కుంటలకు వరద నీటితో పాటు చెత్త చెదారం జాలీలకు తట్టుకొని చెరువు నీటి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు.దీని వలన చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అలా జరగకుండా ఉండేందుకు జాలిలను తొలగించి చెరువు,కుంటలను ప్రమాదం భారీ నుండి కాపాడాలని ముదిరాజులు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**రాయపర్తి/జులై 23(జర్నలిస్ట్ వార్త):**



స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సన్నద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మండల అద్యక్షుడు నూనె అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనీ అన్నారు. బీజేపీ విజయం కోసం కార్యకర్తలు కష్టపడి పని చేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ లకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.గ్రామాల్లో జరిగే ప్రతీ అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందని, నరేంద్ర మోడీ సహకారం తోనే పల్లెల్లో సీసీ రోడ్లు,వీధి లైట్లు, వైకుంఠ ధామాలు, ఇంటింటికీ మరుగుదొడ్లు, పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఒక్కరికీ ఐదు కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు.నిత్యం గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి మంత్రం జపిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీరాముల మురళీ మనోహర్,మాజీ ఎంపీపీ ఎన్.రాంబాబు,ప్రభారీ చింతా స్రృజన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్లకొండ రవి, పల్లె కుమార్, జిల్లా నాయకులు గడ్డం నరేంధర్,మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్,మందపురి రాజు, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,బిజెపి మండల నాయకులు అబ్బోజు సుధాకర్, మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు,బద్రు నాయక్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, మండల నాయకులు రసాల రాకేష్, శ్రీను,సురేష్ నాయక్,అశోక్,సతీష్, విజయ్, ప్రశాంత్,రాకేష్, వినయ్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### -ప్రణవ్



**హుజురాబాద్/జూలై23(జర్నలిస్ట్ వార్త):**మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో హుజురాబాద్ లోని అన్ని మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని,దానికి సంబంధించి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధికారులను కోరారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసుకోవాలని,వర్షాకాలం వలన విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున,ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు.బుధవారం రోజున 5 మండలాల ఎంపీడీవోలు,2 పట్టణాల కమిషనర్ లతో మాట్లాడి తగిన సూచనలు చేశారు.రైతులు వ్యవసాయానికి వెళ్ళే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

### ప్రిన్సిపాల్ మల్లం నవీన్

**నర్సంపేట/జూలై23(జర్నలిస్ట్ వార్త):**



పభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ప్రత్యేక అతిథిగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నర్సంపేట, ప్రిన్సిపల్ సువర్ణ హాజరయ్యారు. ఉత్సవాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గోరింటాకులో శాస్త్రీయతతో పాటు సృజనాత్మకత కూడా ఇమిడి ఉంటాయని,అన్ని మతాల మహిళలు గోరింటాకును ఇష్టపడతారని,ఆషాడంలో గోరింటాకును ప్రతి మహిళా పెట్టుకుంటారని,హిందూ సాంప్రదాయంలో గోరింటాకును గౌరీదేవి ప్రతిరూపంగా భావిస్తారని కొన్ని పురాణ గాథలు ఉన్నాయని, దానితోపాటు విద్యార్థుల యొక్క సృజనాత్మకతను బయటికి తీయడానికి ఇలాంటి సంబరాలు ఉపయోగపడతాయని భవిష్యత్తులో దీనికి సంబంధించిన సర్టిఫికెట్ కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. ప్రత్యేక అతిథి సువర్ణ మాట్లాడుతూ గోరింటాకు (మెహేంది) కి సంబంధించిన డిజైన్ నిపుణులకు ఉపాధి అవకాశంగా కూడా ఉపయోగపడుతుందని కాబట్టి విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలతో తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ముందుకు సాగాలని,విద్యార్థులు దీనిని వృత్తిగా కూడా కొనసాగించవచ్చని తెలియజేశారు.విద్యార్థులు ఉపాధ్యాయురాలు అందరూ గోరింటాకును పెట్టుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగం సమన్వయకర్త ఎస్ రజిత, సభ్యులు డా.గాయత్రి,ఆర్.రుద్రాణి,డా.సంధ్య, మాధవి, డా.గ్లోరి,డా.లక్ష్మీ,దివ్య,స్టాఫ్ సెక్రెటరీ రహీముద్దీన్, ఎస్.కమలాకర్, డాక్టర్ సోమయ్య,డాక్టర్ రాంబాబు, డా.రాజీరు, వీరన్న, రమేష్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బిఎన్ గుప్తా ప్రాజెక్టు మత్తడి



**బయ్యారం/జులై23(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని వినోభనగరం అటవీ ప్రాంతంలో బిఎన్ గుప్తా ప్రాజెక్టు బుధవారం మత్తడి దుంకింది. గత రెండు రోజులుగా ఏజెన్సీలోని అటవీ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షానికి తులారం నిండుకుండలా మారి మత్తడి పోసింది .దీనితో బిఎన్ గుప్తా ప్రాజెక్టు కింద ఉన్న రైతులు తమ వ్యవసాయ పనులలో తాగు చేసుకునేందుకు సమాయత్తమవుతున్నారు. తులారం ప్రాజెక్టు పై నుండి వచ్చే వరద నీరుతో గౌరారం కట్టు చెరువు లోకి భారీగా వరద నీరు చేరుతుంది .కట్టు కింద వట్టే వాగు పక్కన ఉన్న వ్యవసాయ సాగు ఉప్పలపాడు, లక్ష్మి నర్సింహ పురం,శోక్లా తండా, రైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమై సంతోషం వ్యక్తం చేశారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానం నందు మాసశివరాత్రి



**ఐనవోలు/జులై23(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం నందు మాసశివరాత్రి సందర్భంగా బుధవారం స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ స్వామివారి కళ్యాణం, రుద్రహోమము, ఒగ్గ పూజారులచే పెద్దపట్నం వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక జోషి, భక్తులు మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారం చెరువు మత్తడి దుముకింది.



**బయ్యారం, జులై 23,( జర్నలిస్టు వార్త):**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో జిల్లాలోనే కాకతీయులనాటి బయ్యారం పెద్ద చెరువు బుధవారం మత్తడి దుమ్కింది. గత రెండు రోజులుగా ఏజేన్సీ అటవీ ప్రాంతాలలోఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పందిపంపుల, మసివాగు, కొంగరవాగు, ఉదృతంగా ప్రవహించడంతో చెరువులో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగు పై నుండి నీరు పారింది. ఈనెల 22న చెరువులో నీరు 12 అడుగులకు చేరింది.మంగళవారం వచ్చిన ఒక రోజు వర్షానికి 4.5 అడుగులకు చేరి, మొత్తం 16.5 అడుగుల నీటి సామర్థ్యంతో బయ్యారం చెరువు నిండుకుండలా ఉంది. దీనితో మండలంలో రైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

### పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల తరగతుల బహిష్కరణ

### యూనివర్సిటీ క్రాస్ నుండి అశోక జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ. - అనంతరం అశోక జంక్షన్లో రాస్తారోకో




**హనుమకొండ/జూలై (జర్నలిస్ట్ వార్త):**ప్రైవేటు విద్యా రంగంపై ఉన్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యా రంగంపై ఉండదా అని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. బుధవారం జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా కేయూ క్రాస్ రోడ్ నుండి అశోక జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అశోక జంక్షన్ లో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్,పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి నరసింహారావు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ ,ఏఐఎస్బి జిల్లా కన్వీనర్ రోహిత్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం వైఫల్యాల ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న విద్యారంగానికి ఇచ్చిన హామీల నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తూ విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తుందని,రాష్ట్రంలో 2253ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేదని, 1500 పైగా పాఠశాలలో టాయిలెట్స్ లేవని, 28 వేల పైగా పాఠశాలలో కంప్యూటర్స్ లేవని, ఇంగ్లీష్ మీడియం ఇతర రాష్ట్రాల మీడియాలో మాదిరిగా కన్నడ, ఉర్దూ మలయాళం చదువుతున్న విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చారని, ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేశారని, ఇంకా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం పాఠశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకం తీసుకొచ్చినా దానిని అమలు చేయడం లేదని, మధ్యాహ్నం భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాల్సిన ఉన్నా వాటిని పెంచడం లేదని, లైబ్రరీలు, త్రాగునీరు, ప్రహరీ గోడలు, టాయిలెట్స్ అదనపు గదులకు నిధులు ఇవ్వలేదని, పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టి వేయబడిందన్నారు.ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీకి అడ్డూ, అదుపు లేదని, ఎల్ కేజీ నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారని, అడ్మిషన్లు పేరుతో డొనేషన్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకాలతో లక్షల రూపాయల దందా కొనసాగిస్తున్నా ప్రభుత్వం నియంత్రం లేదన్నారు. రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నామని, గురుకులల్లో కనీసం సౌకర్యాలు లేవని, అద్దెభవనాలు నడుస్తున్న 662 గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలోను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని,తక్షణమే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని,ఇంటర్ విద్యాలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాల విద్యా లో ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులను తక్షణమే భర్తీచేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ప్రతిఘటనలు రేవంత్ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఐ.స్టాలిన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ,జిల్లా సహాయ కార్యదర్శి బి రెడ్డి జశ్వంత్. గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్,



జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ జ్యోతి.
జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, అనిల్, రాథోడ్, రాజు, అమ్రిష్, అభినవ్ రెడ్డి, చరణ్, బన్నీ,పిడిఎస్ యు జిల్లా నాయకులు హనంకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు డానియల్ నాయకులు సాయి హర్షత్ పృథ్వి నందు సిద్దు అరుణ్, పిడిఎస్ యు, నాయకులు బి గణేష్, వినయ్ మరో పిడిఎస్ యు నాయకులు సాయి, ఏఐఎస్బి జిల్లా నాయకులు ఎండియాన్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు పూల బోయిన రాజు పాల్గొన్నారు.